తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
ఆదివారం
02 మార్చి 2025
పేజీలు : 8



# కనిపించిన నెలవంక



- నేటి నుండి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం
- ముస్లింలు ఎంతో కఠోర రంజాన్ ఉపవాస దీక్షలు

వార్తా 8వ పేజీలో

ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభమైంది. శనివారం నెలవంక కనిపించడంతో ఆదివారం నుంచి అత్యంత కఠినంగా ఉపవాసాలు కొనసాగనున్నాయి. మార్చి 30న శవ్వాల్ నెలవంక కనిపిస్తే.. 31న రంజాన్ పండుగ జరుపుకోనున్నారు. ఈ మాసంలోనే దివ్య ఖురాన్ అవతరించిందని ముస్లింల విశ్వాసం. ఖురాన్‌లోని 30 అధ్యయాలు ఈ మాసంలోనే పూర్తి చేస్తారు. దీనినే తరావి నమాజ్ అంటారు.

## మైనర్ బాలిక పై లైంగిక వేధింపుల కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**మర్రిగూడ, మార్చ్ 1,( జనంసాక్షి)** మైనర్ బాలిక పై లైంగిక వేధింపుల కేసులో వ్యక్తికి జైలు శిక్ష, నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలం, శివన్న గూడెం గ్రామానికి చెందిన చింత కుంట్ల నర్సిరెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి, అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికపై 2017 సంవత్సరం మే నెలలో లైంగిక వేధింపులకు గురి చేయగా బాలిక తండ్రి మర్రిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా క్రైమ్ నెంబర్ 113/2017 %U/s 54 (D%), 452, 342 ఐపీసీ సెక్షన్ 12 ప్రకారం పోక్సో యాక్ట్-2012 ప్రకారం కేసు నమోదు చేసి కోర్టు కి పంపగా పోక్సో మరియు రేప్ కేసుల ఫాస్ట్ ట్రాక్ నల్లగొండ కోర్ట్ జడ్జ్ కులకర్ణి విశ్వనాద్ దిలీప్ రావు వాదనలు ముగించి సదరు చింత కుంట్ల నర్సి రెడ్డి కి ఒక సంవత్సరము కఠిన కారాగార శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధించడం జరిగనది.

## అంగన్వాడి కేంద్రానికి
# త్రాగు నీటి కష్టలు

- చిన్నారుల గొంతు ఎండుతున్న పట్టించుకోని అధికారులు
- ఆరు నెలల నుండి స్పందించని అధికారులు
- అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు తీవ్ర ఇబ్బందులు




**మర్రిగూడ, మార్చ్ 1,( జనంసాక్షి)**
అంగన్వాడీ కేంద్రానికి తాగునీటి కష్టం, చిన్నారుల గొంతు ఎండుతున్న స్పందించని అధికారులు, అసలే వేసవికాలం అంగన్వాడీ కేంద్రానికి ఆరు నెలల నుండి త్రాగునీటి సరఫరా లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో గల అంగన్వాడి కేంద్రానికి త్రాగునీరు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది, పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అంగన్వాడి టీచర్ చెల్లం సాలమ్మ ఆవేదన వ్యక్తం చేశారు, ఆరు నెలల నుండి పూర్తిగా అంగన్వాడి కేంద్రానికి నీటి సరఫరా నిలిచిపోయిందని మరమ్మతులు చేయాలని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అన్నారు, చిన్నారులకు త్రాగునీటి సమస్యతో పాటు, పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వడ్డించే వంటకు నీళ్లు లేక తీవ్రంగా ఇబ్బంది పడవలసి వస్తుందని తెలిపారు, అంగన్వాడీ కేంద్రానికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## విగ్రహాలను ధ్వంసం చేసిన
# దుండగులకు శిక్షించాలి
### ఎల్‌హెచ్‌పీఎస్

**కారేపల్లి, మార్చి01 (జనంసాక్షి) :**
ఇబ్రహింపట్నం లోయపల్లిలో బంజరా ఆరాధ్యదేవతలైన సేవాలాల్ మహారాజ్, మేరమా యాడి విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులకు వెంటనే గుర్తించి శిక్షించాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుఅజ్మీర సుశీల బాయి డిమాండ్ చేశారు. శనివారం కారేపల్లిలో జరిగిన ఎల్‌హెచ్‌పీఎస్ సమావేశంలో సుశీలబాయి మాట్లాడుతూ సమాజంలో విధ్వేషాలు నింపటానికి, అలజడి సృష్టించటానికి దుండగులు కుట్రలు పన్నుతున్నారన్నారని విమర్శించారు. విగ్రహాలు ధ్వంసం చేసిన వ్యక్తులకు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టాలని, విగ్రాహాలను అదే ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. ఈసంఘటనపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బంజారాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ కారేపల్లి మండల అధ్యక్షుడు అంగోత్ రవి నాయక్ ( ఠాగూర్ నాయక్), నాయకులు బానోత్ శంకర్ నాయక్, బానోత్ దేవ్‌సింగ్ నాయక్, భూక్యా రంజిత్ నాయక్, హట్కర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలి

**ఎండ తీవ్రతకు ఉపరితల గనులలో ఉద్యోగులకు రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి**

**సింగరేణి సంస్థ డైరెక్టర్ కే వెంకటేశ్వర్లు**



**టేకులపల్లి, మార్చి 1(జనంసాక్షి):**
ఎండ తీవ్రత పెరిగినందున ఉపరితల గనులలో పనిచేసే ఉద్యోగుల కోసం రక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ & ప్లానింగ్)కే.వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం ఇల్లందు ఏరియా లోని జెకె-5, కోయగూడెం సి.హెచ్.పి.లలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఇల్లందు ఏరియా జి.యం వి.కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే ఉపరితల గనుల్లో ఎండా తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు తప్పనిసరిగా రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించా లని అన్నారు. ఈ కార్యక్రమం లో జియం ఎన్విరాన్మెంట్ సైదులు, జియం (ఎస్టేట్) రాధాకృష్ణ, ఎస్ ఓ టు జీఎం రామస్వామి,పి.ఓ కే.ఓ.సి. గోవింద రావు జే.కే ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, మేనేజర్ పూర్ణచందర్, సౌరభ్ సుమన్, క్యాలిటీ మేనేజర్ కె. రామదాస్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య..

**ఒక్క చింతకాని మండలంలోనే సంవత్సర కాలంలో**

**4వ రైతు ఆత్మహత్య**



**చింతకాని, మర్చి 01(జనంసాక్షి):**
చింతకాని మండల పరిధిలో చిన్నమండవ గ్రామంలో అప్పుల బాధ తట్టుకోలేక తుపాకుల అగ్గిరాముడు(42) అనే రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది మృతుడు కుటుంబీకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తనకున్నటువంటి మూడు ఎకరాల భూమిలో మొక్కజొన్న సాగు చేశాడని నీళ్లు లేక సాగు చేసిన మొక్కజొన్న సరిగా పండకపోవడంతో పెట్టుబడులు ఎక్కువ అవ్వడంతో అప్పుల పాలయ్యాడని అప్పులు ఎలా తీర్చాలో తెలియని స్థితిలో పురుగులు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అని తెలిపారు. మృతుడు భార్య ఇద్దరు మగ పిల్లలు ఉన్నారని తమ కుటుంబానికి ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని మృతుడి కుటుంబం సభ్యులు కోరుతున్నారు చింతకాని ఎస్ఐ షేక్ నాగుల్ మీరా కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# తీన్మార్ మల్లన్న సస్పెండ్‌ని వ్యతిరేకిస్తున్నాం..

**◆బీసీల వ్యతిరేకిగా కాంగ్రెస్ పార్టీ ◆బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్..**

**మిర్యాలగూడ, మార్చి 01 (జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్న పై సస్పెన్షన్ వేటును తీవ్రంగా వ్యతిరేకిస్తూ పట్టణంలోని బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని బీసీలను చైతన్యం చేస్తూ ముందుకు సాగుతున్న బహుజన యుద్ధనౌక తీన్మార్ మల్లన్న పై కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,తెలంగాణ రాష్ట్రంలో బీసీలను ఒక్కటిగా చేస్తున్నందుకు కొన్ని వర్గాలు తీన్మార్ మల్లన్న పై కక్షగట్టి సస్పెండ్ చేశారని ఆయన అన్నారు. గతంలో అదే పార్టీలో ఉన్నటువంటి అగ్రవర్ణాలు ఆ పార్టీ పీసీసీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై నామమాత్రపు చర్యలు కూడా తీసుకొని కాంగ్రెస్ పార్టీ బీసీల కోసం గలమెత్తుతు బీసీ వాదాన్ని ముందుకు తీసుకుపోతున్న తీన్మార్ మల్లన్న పై వేటు యావత్ బీసీలపై వేటే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యతిరేక పార్టీగా చరిత్రలో నిలిచిపోయిందని అధికారంలోకి రాకముందు బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపించి అధికారం వచ్చిన తర్వాత బీసీల గురించి బీసీలు అభివృద్ధి గురించి మాట్లాడే వ్యక్తులపై వేటు వేస్తున్నారు అంటే కాంగ్రెస్ పార్టీ ఎంత బీసీ వ్యతిరేక ధోరణి అవలంబిస్తుందో బీసీలందరూ గమనించాలని ఆయన అన్నారు. బీసీలలో చైతన్యం నింపుతూ ముందుకు సాగుతున్న తీన్మార్ మల్లన్న పై సస్పెండ్ చేయడానికి బీసీలందరం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. మా హక్కుల గురించి మాట్లాడే



హక్కు మాకు లేదా మాట్లాడితే ఇలా తొక్కి వేసే రాజకీయ పార్టీలను పాతాళంకి తొక్కే రోజులు ముందు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేవల్లి గంగాధర్,ఉపేందర్, జయరాజ్,సిద్ధం రాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

**మిర్యాలగూడ, మార్చి 01 (జనంసాక్షి)** మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులె అధికారులుగా,ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషించి రాణించారని మండల విద్యాధికారి బాలాజీ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం వలన వృత్తిపట్ల ఆసక్తి పెరిగి నాయకత్వ లక్షణాలు మెరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గా లిఖిత్ నాయక్, జిల్లా విద్యాధికారిగా పూజ, మండల విద్యాధికారిగా అఖిల, ప్రధానోపాధ్యాయులుగా కార్తీక్ లు బాధ్యతలు నిర్వర్తించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బగోబ్బారి శ్రీనివాస్ రావు, గురువారెడ్డి,కవిత,శ్రీనివాస్ నాయక్, సయ్యద్ పాషా, లక్ష్మారెడ్డి, నాగయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మల్లన్నను సస్పెండ్ ను తీవ్రంగా ఖండించిన బీసీ నేత లింగంగౌడ్

**మిర్యాలగూడ, మార్చి 01 (జనంసాక్షి)** బీసీలకు జరుగుతున్నటువంటి అన్యాయాలను, ,కులగణన సర్వేలో జరిగినటువంటి లోపాలను ఎత్తి చూపినందుకు బీసీ బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర



కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళిత, బడుగు బలహీన వర్గాల పార్టీ అని చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ అగ్రకులాలకు ఒక న్యాయం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఒక న్యాయం ఏవిధంగా చూస్తుందని ఈ సందర్భంగా అన్నారు.అగ్రకులానికి చెందినటువంటి ఎందరో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడి తిట్టిన వారేనని గాంధీభవన్ తగలబెట్టిన సందర్భాలు కూడా అగ్రకులాల నాయకులు చేశారని,వారికి ఎన్నడూ నోటీసులు ఇచ్చింది గానీ సస్పెండ్ చేయడం గాని జరగలేదని కేవలం బలహీన వర్గాలకు చెందిన వారినే టార్గెట్ చేయడం ఎంత వరకు సమంజసం.బీసీల గురించి మాట్లాడినందుకే తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారని ఈ సందర్భంగా లింగంగౌడ్ కాంగ్రెస్ పార్టీపై అగ్రహా వ్యక్తం చేశారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ బీసీల అగ్రహానికి గురిగాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్, తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలి కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ

**ఖమ్మం, మార్చ్ 01 (జనంసాక్షి)** మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుసహకారంతో స్థానిక 46 డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ప్రతిపాదనల మేరకు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు డివిజన్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన 46 డివిజన్లో శిథిలమైన మురికి కాలువల స్థానంలో కొత్తగా కాంక్రీట్ వాల్స్ తోని మరికి కాల్వలు నిర్మాణం చేయాలని, అవసరమైన చోట్ల సిమెంట్ రోడ్లు వేయాలని రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మురికి కాలువ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వారు అధికారులకు తెలిపారు. అదేవిధంగా మన డివిజన్లో గోళ్ళపాడు ఛానల్ కాలువ పూడ్చి వేసిన ప్రాంతం మరియు స్వర్ణ భారతి కళ్యాణ మండపం నుండి కలెక్టర్ గారి బంగ్లా వరకు బ్రిడ్జి కింద ఉన్న ప్రాంతం చెత్తకు ఆవాసాలుగా మారాయి కావున వాటిని పరిశీలించి పెద్దల కోసం వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు ఆహ్లాదం కొరకు పార్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. వీధి దీపాలు వెలగని చోట్ల వీధి దీపాలు తక్షణమే ఏర్పాటు చేయాలని, మంచినీటి ఆటంకాలు లీకేజీలు ఉన్న చోట తక్షణమే మరమ్మత్తులు చేయాలని సూచించారు. మున్సిపల్ అధికారులు పైన తెలిపిన పనులకు అంచనాలు సిద్ధం చేసి త్వరలో మొదలు పెడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు మరియు డివిజన్ అధ్యక్షులు షేక్ రజ్జి, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నాయకులు గోనెల రవిశంకర్, మీరా సాహెబ్, ఏటుకూరి నరసింహారావు, భైరోజు సంతోష్ , శేఖర్, కాంపాటి వెంకటేశ్వర్లు, నిరంజన్ , మధు తదితరులు పాల్గొన్నారు.

## సాయి సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**కొండమల్లేపల్లి, మార్చి 1 జనంసాక్షి :** కొండమల్లేపల్లి పట్టణంలోని సాయి సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులందరూ వివిధ హెూదాలలో పాఠశాలను సందర్శించడం జరిగింది. సిఎంగా, ఎమ్మెల్యేగా వివిధ హెూదాలో విద్యార్థులు స్థానిక చౌరస్తానందుగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా పాఠశాలకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తారు అనేటటువంటి భావన పిల్లల్లో కలగచేయుటకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై గౌరవ మర్యాదలు తగ్గిపోతున్నాయని ఆవేదన చెందారు. అలా కాకుండా విద్యార్థులకు అవగాహన కలిగించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రావు ఉపాధ్యాయులు రాణి, ప్రసాద్, దుర్గా శంకర్, రాజు, రేఖ, శశిరేఖ, సఫియా, మమత, షమీన, తదితరులు పాల్గొన్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కొదుమూరులో లింగ నిర్ధారణ పరీక్షలు కలకలం..

**కారులోనే లింగ నిర్ధారణ పరీక్షలు..**

**ఆపై ప్రైవేటు ఆసుపత్రిలో గర్భవిచ్ఛిత్తి..**

**ఖమ్మం జిల్లా చింతకానిలో ముగ్గురిపై కేసు..**

**పరారీలో ప్రధాన నిందితుడు**

చింతకాని, మర్చి 01(జనం సాక్షి ) సంచార వాహనాన్నే లింగ నిర్ధారణ కేంద్రంగా మార్చుకుని ఊరూరా తిరుగుతూ అనైతిక కార్యకలాపాలకు తెగబడుతున్న ముగ్గురిపై ఖమ్మం జిల్లా చింతకాని పోలీసులు కేసు నమోదు చేశారు.ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగర పరిధిలోని ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్ చెందిన కాత్యాయని గతంలో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేసేది. నగర శివారు బల్లేపల్లికి చెందిన ఆర్ఎంపీ చారి, డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ రాచబంటి మనోజ్ సొంత ఊరు కొదుమూరు తమ వద్దకు వచ్చే రోగులను ఈమె పనిచేసే ఆసుపత్రికి రిఫర్ చేసేవారు.. ఆ క్రమంలో వీరి మధ్య పరిచయం ఏర్పడింది. అక్రమార్జనకు సిద్ధపడ్డ చారి ఆధ్వర్యంలో వీరు ఏడాది క్రితం ఓ కారు కొనుగోలు చేశారు. అందులో అల్ట్రాసౌండ్ స్కాన్ యంత్రం, ఇతర సామగ్రిని అమర్చుకున్నారు. ఇల్లెందు, మహబూబాబాద్, డోర్నకల్ తదితర ప్రాంతాల్లోని గ్రామాలకు వెళ్తూ గర్భంతో ఉన్న అమాయక గిరిజన మహిళలకు అందులోనే లింగ నిర్ధారణ పరీక్షలు చేసేవారు.అక్కడ పరీక్షలు చేయించుకునేందుకు ఇష్టపడని వారిని బల్లేపల్లి, కొదుమూరులోని సొంత గ్రామానికి తీసుకొచ్చేవారు. గర్భవిచ్ఛిత్తి కోసం ఇల్లెందులో ఓ ప్రైవేటు వైద్యుని వద్దకు పంపుతుండేవారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు చారి ఆచూకీ తెలిస్తేనే ఆ వైద్యుడెవరన్నది తేలే అవకాశమున్నట్లు సమాచారం. టాస్క్‌ఫోర్స్ పోలీసులు 2 నెలలుగా వీరి కార్యకలాపాలపై నిఘా ఉంచారు. గురువారం నలుగురు మహిళల్ని కొదుమూరుకు తీసుకొచ్చిన క్రమంలో నిందితులు మనోజ్, కాత్యాయనిలను విచారించారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**రామన్నపేట, మార్చి 1 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కక్కిరేణి గ్రామంలో శనివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిడి ఉపేందర్ పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా వివిధ హోదాల్లో తమ విధులను నిర్వహిస్తూ నేటి బాలలే రేపటి పౌరులుగా, భారతదేశ భాగ్య విదాతలుగా .. నవ భారత నిర్మాతలుగా రాబోయే కాలానికి కాబోయే కర దీపికలు కావాలి అని వారు అన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా జిల్లా భాను శ్రీ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. విద్య శాఖ మంత్రిగా గుండు సాత్విక్ , యం యల్ ఏ గా గుడిసె మనోజ్ కుమార్, కలెక్టర్ చిల్ల జస్విత, డి.ఇ.ఓ గా కన్నెబోయిన ఉషశ్రీ , డిప్యూటీ డీఈవోగా మేడబోయిన లోహిత్ , ఎంపీడీవో గా కొంపెల్లి శ్రీహర్షిత , తహసిల్దారుగా అంకిరెడ్డి జస్విక , యం.ఇ.ఓ గా కన్నెబోయిన కార్తీక్ వ్యవరించారు. అనంతరం ఉత్తమ పాత్రలు స్వీకరించి పాఠాలు బోధించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిల్ల ప్రేమలత,పాఠశాల ఉపాధ్యాయులు జి గణేష్ , పి గోపాల్ రెడ్డి , కే కృష్ణ , స్వర్ణలత సామజిక కార్యకర్త వేముల సైదులు ,మధ్యాహ్న భోజన కార్మికులు సుభద్ర , ధనమ్మ తో పాటు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ విద్యానికేతన్ లో ఘనంగా 31వ వార్షికోత్సవ వేడుకలు

**కల్లూరు మార్చి 01(జనంసాక్షి)**

కల్లూరులోని విజ్ఞాన్ విద్యానికేతన్లో శనివారం 31 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్లూరు ఏఎంసీ చైర్మెన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో, ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. క్రమ శిక్షణతో విద్యాబద్దులు నేర్చుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక , కళా






రంగాల్లో కూడా తమలో అంతర్లీనంగా దాగి ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఆయా రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగి భవిష్యత్తులో సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఎస్కే ఇస్మాయిల్ ఆధ్వర్యంలో భాగం ప్రభాకర్ చౌదరి, నీరజాదేవీలను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. విజ్ఞాన్ విద్యానికేతన్ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, వేల్పుల కృష్ణయ్య, కావేటి కృష్ణయ్య. విద్యార్థినికేతన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బస్ షెల్టర్ నిర్మాణానికి తొలగిన అడ్డంకి

**బూర్గంపహాడ్ మార్చ్ 01 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీలో స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చొరవతో బస్ షల్టర్ నిర్మాణానికి అడ్డంకులు తొలగాయి. కష్టసాగర్ గ్రామపంచాయతీ లోని ఆరు గ్రామాల ప్రజలు బస్ షెల్టర్ నిర్మించాలని స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి, అటవీ అధికారులతో మాట్లాడి బస్ షెల్టర్ నిర్మాణానికి అనుమతులు ఇప్పించడంతో బస్ షెల్టర్ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో ఆ ఆరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పాయం కి ధన్యవాదాలు తెలియజేశారు.



## ఘనంగా గొడిశాల 73వ పుట్టినరోజు వేడుకలు

**పినపాక, మార్చి01 (జనంసాక్షి):**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాజకీయ భీష్మ, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం 73వ జన్మదిన వేడుకలు బయ్యారం క్రాస్ రోడ్ లోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యకర్తలు రామనాథం చేత కేక్ కట్ చేపించి తినిపించి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామనాథం మాట్లాడుతూ... తాను 1974 నుండి నేటి వరకు అయిదు దశాబ్దాలుగా పార్టీ కోసమే పనిచేస్తున్నానని, ఈ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని అన్నారు. ఎంతోమంది ఇతర రాజకీయ పార్టీ నాయకులు తనని ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన, తాను మాత్రం పార్టీ మారకుండా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కాంగ్రెస్తోనే కొనసాగుతున్నానని తెలిపారు. తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం భూపాలపట్నం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు చాక్లెట్, కేక్, పినపాక ఆసుపత్రిలో రోగులకు అరటిపండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**రామన్నపేట, మార్చి 1 (జనంసాక్షి):**

ఎమ్మార్పీఎస్ వర్గీకరణ లక్ష్య సాధనలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జి మేడి శంకర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ



ఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి, జిల్లా సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య మండల ఇంచార్జ్ నల్ల స్వామి, కందాల దేవేం దర్ సీనియర్ నాయకులు వంగాల మారన్న, నోముల శంకర్, మేడి స్వామి, మేడి ఆంజ నేయులు, కక్కిరేణి రవి, నోముల కృష్ణ, మాది గ కళాకారుల జిల్లా ఉపాధ్యక్షులు నకరికంటి రవి వివిధ గ్రామ అధ్యక్షులు జనపాల లక్ష్మణ్, గాదె ప్రభాకర్, బూడిద కిరణ్, కొండగడప నవీన్, చిప్పలపల్లి అంజయ్య, సింగపంగా నర్సింహా, నోముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**తుంగతుర్తి మార్చ్ 1(జనంసాక్షి) :**

మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద అమరవీరులకు ఫ్లెక్సీకి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసీం మాట్లాడుతూ.. 30 సంవత్సరాల ఉద్యమ పోరాటంలో ఏబిసిడి వర్గీకరణ కోసం అనేక పోరాటాలలో పాల్గొని అమరులైన మాదిగ అమరవీరుల త్యాగం.. మరువలేనిదని అన్నారు తుంగతుర్తి మండల ఇన్చార్జి కొండగడుపుల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ మాదిగ అమరవీరుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మిట్టగడపల పురుషోత్తం గారు రిటైర్డ్ ఉపాధ్యాయులు, మల్లెపాక సాయిబాబా జిల్లా ప్రధాన కార్యదర్శి, మల్లెపాక రవీందర్ మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధికార ప్రతినిధి, ఇరుగు సురేష్ మండల నాయకులు, బొంకూరు నవీన్, గడ్డం సోమేశ్వర్, పుల్లూరి అంబేద్కర్, మల్లెపాక శంబయ్య, చింతకుంట్ల సుందర్, మరికంటి భానుప్రసాద్ లు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నా పత్రాలు



**తుంగతుర్తి,మార్చి 1, (జనంసాక్షి)**

ఈనెల ఐదు నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పబ్లిక్ పరీక్ష ప్రశ్నా పత్రాలు శనివారం తుంగతుర్తి, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ల కు చేరుకున్నాయి. తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మరియు తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ కళాశాలను పరీక్షా కేంద్రాలుగా ,తిరుమలగిరి మండల కేంద్రంలోని మోడల్స్ కళాశాల ను మరియు తిరుమల సహకార జూనియర్ కళాశాలను కేంద్రాలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాల చీఫ్ సూపర్డెంట్లు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**బూర్గంపహాడ్ మార్చి 01 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం బుడ్డగూడెం గ్రామ శివారు కిన్నెరసాని వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను అందిన సమాచారం మేరకు శనివారం బూర్గంపహాడ్ పోలీసులు పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.



## నందికొండ మున్సిపాలిటీ ముస్లిం మైనార్టీ

# నూతన కార్యవర్గం ఎన్నిక

**నాగార్జునసాగర్,మార్చి 01(జనంసాక్షి)**

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ముస్లిం మైనార్టీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఈరోజు ఉదయం 11 గంటలకు ఈఈ/25 మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో నిర్వహించటం జరిగింది, నందికొండ ముస్లిం మైనార్టీ అసోసియేషన్ నూతన ప్రెసిడెంట్ గా సయ్యద్ షబ్బీర్, వైస్ ప్రెసిడెంట్ గా షేక్ గౌస్, సెక్రటరీగా షేక్ అస్గర్ లు ఎన్నికయ్యారు, జాయింట్ సెక్రటరీలు గా సుభాని, కాసిం( చంటి), అబ్దుల్ గని , ట్రెజరర్ గా రహమత్ అలీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ముజ్జు బాయ్, కాసిం( వాటర్ ప్లాంట్), నజీర్ (బిల్డర్), ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్లుగా నజీర్, షరీఫ్, అన్వర్ కమిటీ అడ్వైజర్లుగా ఇక్బాల్, హమీద్ ఎన్నికయ్యారు, ఈ కార్యక్రమంలో నందికొండ ముస్లిం మైనార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## సూర్యాపేట టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

ఈ నెల ఐదు నుంచి జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు రెండు సెట్లు ఏ,బి సెట్లు శనివారం డిస్టిక్ బల్క్ కేంద్రం నుంచి సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నాయి.ఈ ప్రశ్నా పత్రాలను కస్టోడియన్లు బాల్తు శ్రీనివాస్,మేడ నిరంజన్ రెడ్డి, కర్నాటి శ్రీనివాసులు స్వాధీనం చేసుకొని ఆయా 13 సెంటర్లకు సంబంధించిన సీఎస్, డీవోల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో తేదిల వారిగా భద్రపరిచారు. ప్రశ్న పత్రాలను భద్రపరిచే క్రమాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి బాలు నాయక్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా జాగ్రత్తగా ప్రశ్నాపత్రాలను భద్రపర చాలన్నారు. క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే స్ట్రాంగ్ రూములో భద్రపరచాలని తెలిపారు.ఆయా సెంటర్లకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు సరిపడా వచ్చాయా లేదా అనేది ధ్రువీకరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.యాదయ్య, డాక్టర్ మద్దిమడుగు సైదులు, కేఎల్ నరసింహారావు,కృష్ణ, యాదగిరి, శ్రీనివాసులు, పుల్లయ్య, నరసింహారావు,ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఉరేసుకొని యువతి ఆత్మహత్య

**ఖమ్మం రూరల్,మార్చి 01 (జనంసాక్షి):**

ప్రేమ విఫలమై ఉరేసుకొని ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రూరల్ మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం లోని ఖమ్మం నగరంలోని రమణగుట్ట ప్రాంతానికి చెందిన అభిలాష్ ఢీ షో డాన్సర్ ఖమ్మం నగరానికి చెందిన శ్రీ కళ్యాణి (అలియాస్) కావ్యాను గత ఐదు సంవత్సరాలుగా ప్రేమిస్తున్నాడు. గత నాలుగు రోజుల క్రితం అభిలాష్ అమ్మమ్మ స్వగ్రామమైన రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామానికి కావ్యాను తీసుకొచ్చాడు. అభిలాష్ ..నేను మరొక అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుంటున్నానని నువ్వు వెళ్లిపోవాలని కావ్య కు చెప్పడంతో శనివారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో సెల్ఫీ వీడియో తీసి నా చావుకు అభిలాష్ కారణమని నన్ను మోసం చేశాడని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం తెలియజేయడంతో శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఎరువుల దుకాణాలు, సొసైటీ తనిఖీ

### యూరియా నిల్వల పరిశీలన

### జిల్లా వ్యవసాయ ఆధికారి శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ



**హుజూర్ నగర్, మార్చి 1 (జనంసాక్షి):**

మండలంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, స్థానిక డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ లతో కలసి శనివారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో బాగంగా ప్రైవేటు దుకాణాలు, సొసైటీలను తనిఖీ చేసి యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని తెలియ చేస్తూ, ఈ యాసంగి సీజన్ లో రైతులు ముందస్తుగా నాట్లు వేయటం వలన, చలి కారణంగా పొలాలు సరిగా ఎదుగుదల లేక రైతులు మోతాదుకు మించి 1 నుండి 2 బస్తాలు అదనంగా వాడటం జరిగిందన్నారు. దానికి అనుగుణం గానే యురియా స్టాకులు తెప్పించి రైతులకు అందబాటులో ఉంచడం జరిగింది. ఇంకా వారం రోజులు పాటు రైతులకు అవసరమయ్యే యూరియా, రైతులకు అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం. 3682 ఎం టి ఎస్ అందుబాటులో ఉంచటం జరిగింది. అలాగే ఆఖరి దఫా యూరియాతో పాటు పొటాష్ కూడా కలిపి వెయడం వలన గింజ నాణ్యత పెరిగి మంచి దిగుబడులు వస్తాయి అని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్‌గా డాక్టర్ చిన్న నాయక్ అదనపు బాధ్యతలు స్వీకరణ

**రామన్నపేట, మార్చి 1 (జనంసాక్షి):**



రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ గా డాక్టర్ ఎం. చిన్న నాయక్ శనివారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆస్పత్రి సూపరిడెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఈశ్వర్ అదనపు చదువుల నిమిత్తం గాంధీ మెడికల్ కళాశాల కు వెళ్లగా యాదాద్రి భువనగిరి జిల్లా డిసిహెచ్ఎస్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ చిన్ను నాయక్ అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు సిబ్బంది డాక్టర్ చిన్ను నాయక్ కు స్వాగతం పలికి డాక్టర్ ఈశ్వర్ కు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ చిన్ను నాయక్ మాట్లాడుతూ వైద్యులు వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బి వీరన్న, శ్రీనివాస్, విజయలక్ష్మి, మాధవాచారి సిబ్బంది పాల్గొన్నారు.

## జీవధ్వజ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్న మీలా మహదేవ్ దంపతులు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**



జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో 3 రోజులపాటు జరగనున్న జీవధ్వజ పునర్ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా మొదటి రోజు శనివారం సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, విజయ కుమారి దంపతులు అమ్మవారిని ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు.దేవాలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించగా,వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3న జరిగే జీవధ్వజ పునర్ ప్రతిష్ట వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, పబ్బా ప్రకాశరావు, నరేంద్రుని విద్యాసాగర్ రావు, దేవరశెట్టి సోమయ్య, మహంకాళి ఉపేందర్, ముదిరెడ్డి లింగారెడ్డి, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, ఉగ్గం రాములు, కక్కిరేని చంద్రశేఖర్, కక్కిరేని పద్మ, కర్నాటి సూర్యకళ, మహంకాళి కవిత, గోపారపు స్వరూప రాణి, ముదిరెడ్డి ప్రభావతి ,బచ్చు నీరజ, ఓరుగంటి కరకరత్నం , జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ల హక్కులను హరించే చట్టాలను వెనకు తీసుకోవాలి

**నేరేడుచర్ల, మార్చి 01(జనంసాక్షి):**



కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 'అడ్వకేట్ ఎమెండ్ మెంట్ బిల్లు 2025'అడ్వకేట్ల హక్కులను హరించే విధంగా ఉండడమే గాక న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉందని హుజూర్నగర్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి చిత్రం విశ్వనాథం అన్నారు. శనివారం ఆయన నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అడ్వకేట్లను తమ చెప్పుచేతల్లో ఉంచుకుంటూ, న్యాయ వ్యవస్థను నియంత్రించే విధానాన్ని వ్యతిరేకిస్తూ పోరాటానికి సిద్ధ పడాలని న్యాయవాదులను కోరారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్లుగా ముగ్గురు కేంద్ర ప్రభుత్వం నియమించేవారు ఉండాలనే సవరణ బార్ కౌన్సిల్ పైన కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ కిందకే వస్తుందన్నారు. ఈ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు.ఈ అడ్వకేట్ ఎమెండ్‌మెంట్ బిల్లు సవరణల ద్వారా బార్ అసోసియేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు.సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ పేరుతో ప్రతి ఐదేళ్ళకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్, ప్లేస్ ఆఫ్ ప్రాక్టీస్, సదరు అడ్వకేట్ రెగ్యులర్ ప్రాక్టీస్ చేస్తున్నాడా లేదా అని వెరిఫికేషన్, ఇవన్నీ అడ్వకేట్ల హక్కులను కాలరాచి అడ్వకేట్లను నియంత్రించే ప్రయత్నంగానే ఉందన్నారు.

## మల్లం రాములమ్మ మృతి బాధాకరం

**చింతపల్లి మార్చి 01 (జనంసాక్షి)**

చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన మల్లం రాములమ్మ మృతి బాధాకరమని వైస్ ఎంపీపీ యాదిగౌడ్ అన్నారు, శనివారం రోజున వింజమూరు గ్రామంలో మల్లం రాములమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నూనె జగన్, ఎండి హమీద్, ఎం శ్రీకాంత్, ఎం వేణు, తదితరులు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నా పత్రాలు

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
మార్చి 05 నుంచి జరిగే ఇంటర్మీడియట్ పరీక్ష ప్రశ్నా పత్రాలు శనివారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు చేరాయి.ప్రత్యేక వాహనంలో వచ్చిన రెండు సెట్ల పరీక్ష పత్రాలను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, చీఫ్ సూపర్డెంట్ వెంకట రమణ, డిపార్టమెంటల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో భద్ర పరిచారు.మార్చి 05 నుంచి 22 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని,పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యం అయిన ప్రవేశం ఉండదని, పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని,పరీక్ష రాసే విద్యార్థులు,ఉదయం 8.30 గంటలకే పరీక్ష



కేంద్రానికి చేరుకోవాలని,సూచించారు.పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 వరకు జరుగుతాయని,నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో మొదటి సంవత్సరం 360 మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరం 360 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు.నేరేడుచర్ల స్పందన జూనియర్ కళాశాల,గరిడేపల్లి మండలంలో గడ్డిపల్లి మోడల్ స్కూల్,గరిడేపల్లి కస్తూరిబా పాఠశాల, విద్యార్థులు,మండలంలోని చిల్లేపల్లి ఉన్న(గుడుగుంట్లపాలెం)జ్యోతి రావు పులే గురుకుల బాలికల విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ ఒగ్గు సతీష్,డి.వో శ్రీనివాస్ రెడ్డి,ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాస్ రావు,జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య,కానిస్టేబుల్ గుంజ వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**చందంపేట మార్చి 1 జనంసాక్షి**
చందంపేట మండలం నక్కల గండి తండాకు చెందిన "కాట్రావత్ రూప్ల సరోజ దంపతులకు చెందిన ఇద్దరు అబ్బాయిలు (7సంవత్సరాలు, 5సంవత్సరాలు) " నక్కలగండి ప్రాజెక్టు వద్ద నిన్న సాయంత్రం ఈత కొట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోవడం జరిగింది.
విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ వారి యొక్క ఇంటికి వెళ్లి "మృతుల తల్లిదండ్రులను పరామర్శించి, ధైర్యంతో ఉండాలని చెప్పి మీకు భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పడం జరిగింది
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య నాయకుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే ఈ లిఎండాకాలం సమయంలో బడి పిల్లలు, చిన్న పిల్లలు ఇంటి వద్దే ఉంటారు కాబట్టి తల్లిదండ్రులు వారి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు.

## మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధన

### మాదిగ అమరవీరుల యాదిలో అన్నదాన కార్యక్రమం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కృషితో పాటు అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, యాతాకుల రాజయ్యమాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు, నాయకులు బొజ్జ సైదులు మాదిగ అన్నారు.మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్దాస్ జానీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్దాస్ జానీ జె మాట్లాడుతూ మాదిగల 30 సంవత్సరాల కల ఎస్సి వర్గీకరణ సాధనలో ఎంతో మంది మాదిగలు అమరులయ్యారని, వారి జ్ఞాపకార్థం నేడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి కృష్ణ మాదిగ, ములుగురి రాజు మాదిగ, చెరుకుపల్లి సతీష్ మాదిగ, బొజ్జ వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మసానికి ఏర్పాట్లు పూర్తి

**దేవరకొండ, మార్చి 01(జనం సాక్షి)**




నేటి నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా దేవరకొండ ఈద్గా %ఆ% మక్కా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో మక్కా మస్జిద్ తో పాటు నగరంలోని ప్రధాన మస్జిద్ లలో ప్రత్యేక ప్రార్థనల కోసం ఏర్పాట్లు కొనసాగుతున్నాయని ఈద్గా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీముద్దీన్, మహ్మద్ ఇలియాస్ పటేల్ లు పేర్కొన్నారు. శనివారం స్థానిక మక్కా మస్జిద్ లో జరిగిన ఈద్గా కమిటీ సమావేశం లో వారు మాట్లాడుతూ ఆకాశంలో నెల వంక కనిపించగానే సామూహిక ప్రార్థనలు (తరావి నమాజ్ ) లు ప్రారంభంమౌతాయని, నెల రోజులపాటు ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలు (రోజా ) ఉంటారని తెలిపారు, నిత్యం సాయంత్రం ఇఫ్తార్ సమయం లో రోజా విరమణకు మక్కా మస్జిద్ లో ఖజ్జురాలు పండ్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిదంగా ప్రతి ఏడాది మాదిరిగా వితంతువులకు, (బేవా) అనాధలకు, (యతిమ్) వికలాంగులకు , (మాజూర్) ల కోసం పలువురు దాతల సహాయంతో లిరంజాన్ పండుగ ప్యాకేజిలి ఏర్పాటు చేస్తామని, దాదాపు 500 మంది కుటుంబాలకు ఈ యొక్క రంజాన్ ప్యాకేజీ అందించేందుకు కృషి చేస్తామన్నారు. పండుగ రోజు ఈద్గా వద్ద జరిగే ప్రత్యేక ప్రార్థనలకు ఈద్గా లో అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశం లో కమిటీ గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అలీ, సభ్యులు ఎస్ కె బురానొద్దీన్ , సయ్యద్ దస్తగిర్, సయ్యద్ జమిన్ అలీ, మహ్మద్ సలీమ్, మహ్మద్ ఖాజా మైనొద్దీన్, ఎండి షబ్బీర్, మహ్మద్ ముజీబ్, మహ్మద్ అఫ్రోజ్, మహ్మద్ జాఫర్, మహ్మద్ షకీల్, ఎండి షఫీ, సయ్యద్ బారి, మహ్మద్ షేబాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి

**హుజూర్ నగర్, మార్చి 1 (జనంసాక్షి):**



రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం హుజూర్ నగర్ తాసిల్దార్ నాగార్జునరెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తుందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మిర్చి రైతులకు కంట కన్నీరే మిగిలిందని, క్వింటాకు 25 వేల అందించే విషయంలో ప్రభుత్వం నోరు మెదపడం లేదన్నారు. పిఎసియస్ ల్లో దొడ్డురకం యూరియా, పురుగుమందులు సరిపడా అందుబాటులో లేవన్నారు. ఈ కార్యక్రమంలో కౌలుదారుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల మురళి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు వట్టేపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, పిఎసిఎస్ డైరెక్టర్ ఇందిరా లక్ష్మి, రైతు సంఘం నాయకులు జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల వెంకన్న, గణపవరపు శ్రీను, చిన్నం వీరమల్లు, పంగా వెంకటి తదితరులు ఉన్నారు.



## స్వపరిపాలనలో అలరించిన క్రిష్ణవేణి విద్యార్థులు

**రామన్నపేట, మార్చి 1 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలో విద్యార్థులు వివిధ పాత్రలలో అలరించారు. ఉపాధ్యాయులుగా, అధికారులుగా వివిధ వేషధారణలలో తమ పాత్రలకు తగ్గట్టుగా ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించి, తరగతి గదిలో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా వి. వెంకటరమణ, ఆడిషనల్ కలెక్టర్ గా జె. చరణ్ కుమార్, డి ఈ ఓ గా హేమశ్రీ, ఎమ్మార్వో గా బి. మహావీర్, ఎమ్ ఈ ఓ గా పి. శ్రీజ, కరెస్పాండెంట్ గా వి. వర్షిత, ప్రిన్సిపాల్ గా కె.ఉషశ్రీ తమ పాత్రలు పోషించారు. అనంతరంజరిగిన సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి అభినందించి బహుమతులు అందజేసారు.

## మార్చి 3న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :**
జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో మార్చి 3న సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.శరత్ మ్యాక్సీ లేజర్ కంటి హాస్పిటల్, వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు తమ వెంట హెల్త్ కార్డు తీసుకొని రావాలని సూచించారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**పాలక వీడు (జనంసాక్షి)**
విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. శనివారం పాలకవీడు జెడ్పి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు మానస ఆధ్వర్యంలో 31 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా,జిల్లా అధికారులు గా పాత్రలను నిర్వహించారు.కలెక్టర్ గా రమ్యశ్రీ, డీఈవోగా స్వాతి,ఎంఈఓ గా మనిషా వ్యవహరించారు. చక్కని ప్రతిభ కనబరచిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు ప్రోత్సాహంగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య, ఉపాధ్యాయులు స్వప్న , శ్రీనివాస్ రెడ్డి, సైదులు, నాగేశ్వరరావు,సుభాషిని,రెహమా, నరేష్, కవిత, నాగరాజు, నర్సోజి తదితరులు పాల్గొన్నారు.





# పాదం కలిసే రథం కదిలే

## వైభవంగా స్వామి వారి రథోత్సవం

**చింతపల్లి, మార్చి 01 (జనంసాక్షి)**
చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి రథోత్సవాన్ని వైభవంగా ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ, భాస్కర్ శర్మ,ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్సవాలను తిలకించేందుకు పలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి రథాన్ని లాగేందుకు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, కొమిరిశెట్టి శెట్టి వెంకటయ్య, వీరమళ్ల యాదయ్య, ఆలంపల్లి వెంకటయ్య, అలంపల్లి సంతోష్,చేనమోని రాములు, ఎర్ర వెంకటయ్య, ఉప్పల యాదయ్య, ఎల్లెంకి రవి, నాళ్ల శివకుమార్, గోవింద్ ప్రసాద్ ,కుందేళ్ళ చెన్నయ్య, సోమారాజు ప్రదీప్,శివర్ల నాగేష్, గుర్రం నాగరాజు, శేఖర్,శివ,పాండు, తదితరులు పాల్గొన్నారు..

# విద్యాభివృద్ధియే లక్ష్యంగా సామాజిక సేవలు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
విజ్ఞానాభివృద్ధికి పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా సేవలందించడం అభినందనీయమని శ్రీ సరస్వతీ విద్యా నిలయం యాజమాన్య కమిటీ చైర్మన్ ఒంటెద్దు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వాసవి రీజియన్ మీటింగ్, జోన్ సందర్శన కార్యక్రమంలో భాగంగా మిర్యాల సుధాకర్, చల్లా లక్ష్మయ్య నేతృత్వంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్ సరస్వతీ విద్యా నిలయం పాఠశాలకు 15 వేల రూపాయల విలువైన కుర్చీలను, కార్యాలయ టేబుల్స్ అందజేశారు. ఈ సందర్భంగా నాణ్యమైన విద్యను అందించే దిశగా పాఠశాలకు సేవ అభినందనీయమని యాజమాన్య కార్యదర్శి యానాల వెంకటరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బిక్కుమల్ల కృష్ణ,గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య, నూనె యుగేందర్, సంతోష్, నరేష్ పాల్గొన్నారు.శ్రీ సరస్వతి విద్యాలయం పాఠశాలకు దాతలుగా ముందుకు వచ్చిన క్లబ్ నిర్వాహకులకు పాఠశాల కమిటీ ఉపాధ్యక్షులు గుండా రమేష్ కృతజ్ఞతలు చెప్పారు.

# రామాలయం నిర్మాణానికి విరాళం

**హుజూర్ నగర్, మార్చి 1 (జనంసాక్షి):**
పట్టణ పరిధిలోని గోవిందపురంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి ఆలయ కమిటీ చైర్మన్ ఇట్టిమల్ల వెంకటేశ్వర్లు, ఆయన తల్లిదండ్రులైన ఇట్టిమల్ల కోటయ్య ముత్తమ్మ దంపతుల ద్వారా 50,125/- విరాళాన్నీ శనివారం కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇట్టిమల్ల బెంజిమెన్, బొల్లెద్దుజైలు, ఇట్టిమల్ల జానికిరాములు, ఇట్టిమల్ల రామకృష్ణ, దాసరి రాములు, ముడుసుపాపారావు, లక్ష్మీ నరసయ్య, పాశం కోటమ్మ, నారాయణ, రాంబాబు, ధనమూర్తి, రంజిత్, రాజేష్ పాల్గొన్నారు.





# పైలెట్ ప్రాజెక్టు గ్రామాలలో నూరు శాతం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తహాశీల్దార్ కు వినతి పత్రం

**ముదిగొండ, మార్చి 1, (జనంసాక్షి):**
ముదిగొండ మండలం పరిధిలోని ఖానాపురం గ్రామంలో ఇటీవల పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామంలో నూరు శాతం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని శనివారం మధ్యాహ్నం ముదిగొండ తహసిల్దార్ సునీత ఎలిజబెత్ కి ఆ గ్రామ లబ్ధిదారులు వినతి పత్రాన్ని అందజేశారు 17 ఇల్లు మాత్రమే ఇస్తానని అధికారులు చెప్పారని ఇది సరైనది కాదని 107 ఇండ్లు ఇవ్వాల్సి ఉందని వారు తహాశీల్దార్ దృష్టికి తీసుకుని వచ్చారు కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి వెంకట్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది వారికి ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను చూపుతూ తాసిల్దార్కి, తలారి పిచ్చయ్య, మాలోజి గోవింద్,వెంకటేశ్వర్లు, మాలోజి శ్రీను, గంధం రామకృష్ణ, దుంపల నాగరాజు, జాలాది రాంబాబు, కొత్త నరేశ్, కొనకండ్ల వెంకటనారాయణ, బొడ్డు శైలేంద్ర, బత్తిన సురేందర్ జాలాది శ్రీను, జాలాది అశోక్ , చౌడం శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు.

# ఇంగ్లీషు ఒలంపియాడ్‌లో సత్తా చాటిన స్మార్ట్ కిడ్జ్ విద్యార్థులు



**ఖమ్మం, మార్చి 1, (జనంసాక్షి) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తెలిపారు. సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ సంస్థ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్ లో తమ పాఠశాల విద్యార్థులు 61 మంది జోనల్ లెవెల్ గోల్డ్ మెడల్స్ 40 సాధించారని, జోనల్ లెవెల్ బ్రాంజ్ మెడల్స్ 8 మంది విద్యార్థులు, స్కూల్ లెవెల్ గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ 8 మంది విద్యార్థులు సొంతం చేసుకున్నారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిభ చూపిన పాఠశాల విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మెరిట్ సర్టిఫికెట్లను, మెడల్స్ ను శనివారం అందజేశారు. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు ఒలంపియాడ్ , క్రీడా, సాంస్కృతిక , ప్రతిభాపాటవ పోటీలలో తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.



# మాదిగల అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**ఆళ్లపల్లి మార్చి 01( జనంసాక్షి):**
మాదిగల అమరవీరుల సంస్మరణ దినోత్సవం శనివారం మండల కేంద్రంతో పాటు మర్కోడు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కందే రాంబాబు, అధికార ప్రతినిధి కీసర శివ, ప్రచార కార్యదర్శి ఇనుముల ఇందు కుమార్, ప్రధాన కార్యదర్శి బొమ్మెర ముసలయ్య, ఉపాధ్యక్షులు దొడ్డి రాము, మాట్లాడుతూ వీరులకు మరణం లేదని సజీవంగానే జీవించి ఉంటారని అన్నారు. అమరులు నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి వానపాకుల నాయుడు , యువసేన కీసరి లాలు, కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు ,ప్రవీణ్, నరసింహారావు, సందీప్, రామ్మూర్తి ,మల్లేష్ ,బాబురావు, భాస్కరరావు, నరేష్, బక్కులు, కిసరి రాంబాబు, వేంకన్న, సమ్మయ్య, నాగేష్, అశోక్, శేఖర్,బందు లాలు,రంజీత్,బక్కులు, కృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నేరేడుచర్ల (జనంసాక్షి):**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దాచారం గ్రామంలో పాఠశాల స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులు, డిఈఓ గా గంధం దీక్షిత, ప్రధానోపాధ్యాయురాలుగా రమ్య శ్రీ, ఉపాధ్యాయు లుగా, అలరించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు వీనా రాణి మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థుల్లో సమయపాలన, పని నైపుణ్యం వంటి సుగుణాలను పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్య యాదవ్,యడవెల్లి సత్య నారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




# మూసి ప్రక్షాళన పై అఖిలపక్ష పార్టీలతో సీఎం సమావేశం జరపాలి

## ○ ఎస్ వీరయ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు




**భూదాన్ పోచంపల్లి, మార్చి 1(జనంసాక్షి):**
మూసి ప్రక్షాళన శుద్ధికరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా తీసుకున్న కర్తవ్యం పై సిపిఎం పార్టీ ఆహ్వానిస్తూనే రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్ష పార్టీలతో సమావేశం జరిపి మూసి శుద్ధికరణ ప్రక్షాళన పై డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు.
శనివారం నాడు భూదాన్ పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలో జిల్లా నాయకత్వస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి జండా ఆవిష్కరణ చేసి అనంతరం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్భాటంగా తీసుకున్న మూసి ప్రక్షాళన అనే అంశాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తుంది కానీ మూసిని ఆధారం చేసుకుని మూసి ఇరువైపులా జీవిస్తున్న పేద మధ్యతరగతి ప్రజల నివాస ప్రాంతాలను కూల్చడం సరైనది కాదని, అదేవిధంగా మూసి ఆధారిత ప్రాంతాలలో పెరుగుతున్న పరిశ్రమల కాలుష్యాన్ని నివారించకుండా రోజురోజుకు పెరిగిపోతున్న పరిశ్రమల వ్యర్థాలను మూసిలో కలపడం మూలంగా నీటి కాలుష్యం పెరిగి ప్రజలకు అనేక రకాల చర్మవ్యాధులు, గర్భకోశ వ్యాధులు, అనేకం వస్తున్నాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి అఖిలపక్ష పార్టీలతో సమగ్రమైన రిపోర్టును తయారుచేసి మూసి ప్రక్షాళన పై శుద్ధికరణపై దృష్టి పెట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, ఎండి పాషా, బొడ్డుపల్లి వెంకటేష్, గుండు వెంకటనర్సు, గంగదేవి సైదులు, దోడ యాదిరెడ్డి, అవ్వారు రామేశ్వరి, ఎంఏ ఇక్బాల్, వనం ఉపేందర్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, రాగిరు కిష్టయ్య, గోశిక కరుణాకర్, పైళ్ల గణపతిరెడ్డి మండల కార్యదర్శులు పల్లెర్ల అంజయ్య, గాడి శ్రీనివాస్, ర్యాకల శ్రీశైలం, పోతరాజు జహంగీర్, వేముల భిక్షం, కొల్లూరు ఆంజనేయులు, దుబ్బాక జగన్ బుర్రు అనిల్, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, పల్లే మధుకృష్ణ, లావుడ్య రాజు, మంచాల మధు, శ్రీనివాస్, గూడూరు బుచ్చిరెడ్డి, పత్తి బిక్షపతి, అందెల జ్యోతి తదితరుల పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు



**బూర్గంపహాడ్ మార్చ్ 01 (జనంసాక్షి)**
భద్రాది కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక సిఐటియు కార్యాలయంలో కేంద్ర బడ్జెట్ పై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కందుకూరి నాగేశ్వరరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ పార్లమెంటులో ప్రవేశ పెట్టిన 8వ బడ్జెట్ కార్పొరేటు శక్తులకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. కష్ట జీవులకు ఏమాత్రం ఉపయోగం లేదని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టడం వల్ల దేశ ప్రజలకి సామాన్య ప్రజలకి ఒరిగింది.ఏమీ లేదని అన్నారు. కేవలం అదానీకి, అంబానీ కార్పొరేటర్ శక్తులకి ఉపయోగపడే బడ్జెట్ అని అన్నారు. వాస్తవానికి బడ్జెట్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనికి 2లక్షల 50 కోట్లు ఈ బడ్జెట్లో పెట్టాలి కానీ ఎంత పెట్టారో చూడండి 86 వేల కోట్లు బడ్జెట్లో పెట్టారని, గత సంవత్సరం 25 వేల కోట్లు ఉపాధి కార్మికులకి ప్రభుత్వం అప్పు ఉన్నదని 86 వేల కోట్లల్లో 25 వేల కోట్లు తీసేస్తే 61 కోట్లు మాత్రమే 2025, 26 సంవత్సరంలో పనిచేసే కార్మికులకి కేటాయించారన్నారు. బడ్జెట్ ప్రజల పైన జిఎస్టి, టాక్స్ పేరు తో ఉప్పు దగ్గర నుండి ప్రతి వస్తువు పైన జిఎస్టి వేస్తున్నారని,ప్రజల సొమ్మును ప్రభుత్వం లాక్కొని, మొత్తాన్ని కార్పొరేట్లుకు ఇస్తుందన్నారు. గ్రామాలలో సామాన్య ప్రజల దగ్గర డబ్బులు లేక కొనలేని పరిస్థితి వుండి, ఫ్యాక్టరీలలో ఉత్పత్తి నిలవలు పెరిగి పోతున్నాయని, పారిశ్రామలు, చిన్న తరహా పరిశ్రమలు మూతపడుతున్నాయన్నారు. ఉత్పత్తి కార్పొరేట్ చేతుల్లో కంప్యూటర్లు, యంత్రాలు ద్వారా పనులు చేయిస్తూ కార్మికులను బయటికి వెళ్లగొడుతున్నారని, దీంతో కార్మిక కుటుంబాలు రోడ్డునపడుతున్నాయన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజల పైన మోపే భారాలను ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ప్రజలలోకి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ రైట్కూలులు, కూరీలీలు, కార్మిక, శ్రామిక, కర్షకులు మొత్తం కదిలి వచ్చి కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బోళ్ళ ధర్మ, ఇలాసాగరుపు నాగేందర్, కన్నయ్య, సత్యం, ఎస్కే మేరా, సీతమ్మ, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలంపల్లిలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

### ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లా స్థాయిలో పోటీలు



**కారేపల్లి, మార్చి01 (జనంసాక్షి) :**
ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయి వాల్ బాల్ పోటీలు శనివారం కారేపల్లి మండలం పోలంపల్లిలో ప్రారంభించారు. పోలంపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను కోయదొరలు జబ్బ కృష్ణ, ఈసం సీతారాములు ప్రారంభించారు. పోటీలు ఉత్సహ భరితంగా ప్రారంభమైనాయి. ఈసందర్భంగా పెద్దలు మాట్లాడుతూ యువకులు స్నేహ భావంతో మెలుగుతూ తోటి వారికి సాయం అందించాలన్నారు. యువకులు గ్రామంలో సమాజ సేవకు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు కల్తీ పఅథ్వీరాజ్, జబ్బ శివరాం, మంజు, మూతి కోటేశ్వరరావు, అలెం వెంకటేశ్వర్లు, భద్రమ్మ, సీత, వెంకటలక్ష్మి, కల్తి సతీష్, వాసం కిషోర్, ఈసం వేణు, హెచ్ఎం సుందరయ్య, పీడీ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.





# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

**టేకులపల్లి, మార్చి 1( జనంసాక్షి):**
ఎస్సీ వర్గీకరణలో ఉద్యమించిన మాదిగలు అమరులైన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. శనివారం మండల కేంద్రంలో పోలే పొంగు లక్ష్మణ్ మాదిగ అధ్యక్షతన అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం ఆర్ పి ఎస్ జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షు లు జనక ఇస్తారి మాదిగలు మాట్లాడుతూ 1994 నుండి 2025 వరకు మాదిగ ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణ కోసం తమ అమూల్యమైన ప్రాణాలను ఇచ్చిన వారి త్యాగాలను జాతి ఎప్పుడు మర్చిపోద ని, వారి త్యాగాలు స్మరిస్తూ మాదిగ జాతి బిడ్డల భవిష్యత్తు కోసం వారిచ్చిన త్యాగాలు అమరత్వాన్ని జాతి ఎల్లప్పుడూ వారిని స్మరిస్తూ వారి ఆశయ సాధనలో జాతి ముందుకు పోతుందని అన్నారు. మృతవీరులు ఎల్లప్పుడూ జాతి మదిలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీల ఏ బి సి కాకుండా ఎస్సీలఏబీసీడీ లుగా ఎస్సీ వర్గీకరణ ఎస్సీ 59 కులాలకు న్యాయం జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని, దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి నాటి దామోదర సంజీవయ్య మాల నుండి నేటి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేమాల వరకు మాల సామాజిక వర్గానికి జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉన్నత స్థాయిలో ఉంచి, మాదిగలను చిన్నచూపు చూసిన కాంగ్రెస్ పార్టీ మాదిగలకు కూడా కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలో ఉన్నత స్థానం కల్పించాలని త్వరగా వర్గీకరణ తెలంగాణలో అమలు చేసి మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ వెంకన్న మాదిగ, కుక్కమూడి శంకర్ మాదిగ, పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, బండారి శీను మాదిగ, చినుక శ్రీకాంత్ మాదిగ, గుగ్గిళ్ళ సావిత్రి మాదిగ, బోడ మంచ, ఇస్లావత్ చందా,ఇస్లావత్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల జీవో విడుదల చేయాలి

## ఏఐటీయూసీ డిమాండ్





**బూర్గంపహాడ్ మార్చి 0 1 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం ఫిమాకెమ్ కంపెనీ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు జీవో విడుదల చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. గడ్డం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల జీవోను విడుదల చేయాలని ఏ టి యు సి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహా రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కెవి రావులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను 2012 నాటి జీవో నెంబర్ 11 ప్రకారం వీడిఏ కలిపి చెల్లిస్తున్నారని, 15 సంవత్సరాల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు అనేక రేట్లు పెరిగాయని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు కూడా పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అన్ స్కిల్డ్ కార్మికులకు కనీస వేతనం నెలకు రు 26,000/-లు తగ్గకుండా ఆపై క్యాడర్లకు అంతకంటే ఎక్కువగా నిర్ణయించి జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు జీవోలు సాధించేందుకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో కార్మిక వర్గానికి మొండి చేయి చూపిందని బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకే రాయితీలు కల్పించారని, పేదల పొట్టలు కొట్టి పెద్దల బొజ్జలు నింపుతున్నారని విమర్శించారు. బిజెపి మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ఇందు కొరకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రూపాయి విలువ పడిపోయి నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని దేశంలో 100 కోట్ల ప్రజల కొనుగోలు శక్తి క్షీణించిందని సర్వే సంస్థలు వెల్లడి చేశాయన్నారు. బిజెపి మత రాజకీయాలు చేస్తూ తక్షణ ప్రజా సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చుతుందని విమర్శించారు. కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బర్ల వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


# పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట

## భక్తి శ్రద్ధలతో హెూమాలు, అభిషేకాలు



**కారేపల్లి, మార్చి 01 (జనంసాక్షి) :**
కారేపల్లిలో నూతనంగా నిర్మించిన మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విగ్రప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభమైనాయి. శనివారం ఆలయ వద్ద హెూమమండపంలో మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు. ప్రతిష్టించే ధ్వజస్ధంభం, గోవిందమాంబ వీరబ్రహ్మేంద్ర స్వామి వార్ల విగ్రహాలకు పంచామృత అభిషేకాలు చేశారు. ప్రముఖ వేదపండితులు దోనోజు పరిపూర్ణాచార్యులు ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలలో ఉపనిషత్ పారాయణం, చేశారు. స్వామివార్ల ప్రతిష్ట విగ్రహాలతో గ్రామోత్సవం జరిపారు. నిర్వహించారు. ఈ పూజలలో తుమ్మోజు రామమూర్తి- ధనలక్ష్మి, వేములూరి కోటాచారి-సుజాత, పోలోజు నరసయ్య చారి-కమలమ్మ, అబ్బనపురి వెంకటేశ్వర్లు- విజయ, తాటికొండ వెంకటాచారి-సత్యవతి దంపతులు పాల్గన్నారు. 2వ తేదిన ప్రతిష్టకు ప్రజాప్రతినిధులు, విశ్వబ్రహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు హాజరుకానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# కనిపించిన నెలవంక



కొండమల్లేపల్లి, మార్చి 1( జనంసాక్షి ) :
నేటి నుండి పవిత్ర రంజాన్ ఉపవాసాలు ప్రారంభం అవుతాయి. పవిత్ర రంజాన్ ఉపవాసలతో ముస్లింలు ఎంతో కఠోర రంజాన్ ఉపవాస దీక్షలు పాటిస్తారు. ముస్లింల పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ అవతరించినది రంజాన్ మాసంలోనే. రంజాన్ పండుగకు మరో పేరు ఈద్ ఉల్ ఫితర్. రంజాన్ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది. పండుగ మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది. ముస్లింలు చాంద్రమాన కేలండర్ ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల రంజాన్. దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం దివ్య ఖురాన్ గ్రంథం రంజాన్ మాసంలో అవిర్భవించడమే. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ప్రత్యేకత.

**రంజాన్ ఉపవాసాలు ఎందుకు ఉంటారు :**
రంజాన్ సమయంలో ఉపవాసం ఉండడం అనేది ముస్లిం సోదరులకు తప్పనిసరి. ఆరాధనా, ఉపవాసం అనేవి అల్లాకు భక్తులను చేరువ చేసే మార్గంగా చెప్పుకుంటారు. రంజాన్ సమయంలో ఉపవాసం ఉండడానికి ఇంకా అనేక కారణాలను వివరిస్తారు. రంజాన్ నెలలో ఉపవాసం ఉండడం అనేది అల్లా పట్ల భక్తిని చూపించే ఒక మార్గం. అల్లా వారికి ఇచ్చిన ఆనందకరమైన జీవితానికి కృతజ్ఞతలు వ్యక్తపరిచే మార్గంగా కూడా చెప్పుకుంటారు. రంజాన్ నెలలో ఉపవాసం అనేది స్వీయ క్రమశిక్షణను, స్వీయ నియంత్రణను పాటించడమేనని ముస్లింలు అంటారు. శారీరక కోరికలను అదుపులో ఉంచుకోవడానికి ఆధ్యాత్మిక అంశాలపై దృష్టి పెట్టడానికి ఇది ఉపయోగపడుతుంది. రంజాన్ నెలలో ఉపవాసం ఉండడం వల్ల ఆకలి, దాహంపై నియంత్రణ వస్తుంది. తినడానికీ, తాగడానికి తగినంత సౌకర్యాలు లేని వారి కష్టాలను కూడా మీరు అర్థం చేసుకోవచ్చు. రంజాన్ ఉపవాసం వలన దాన ధర్మాలు చేయాలన్న ఆలోచన కూడా వస్తుంది. రంజాన్ సమయంలో ఉపవాసం ఉండడం వల్ల ఆత్మ శుద్ధి అవుతుందని అంటారు. ఆధ్యాత్మిక అవగాహన కూడా పెరుగుతుందని చెబుతారు. మీ పాపాలకు క్షమాపణ కోరే సమయం కూడా ఇదేనని అంటారు. రంజాన్ అనేది కుటుంబం సమాజం కలిసి చేసే పండుగ. ఉపవాసం విరమించేటప్పుడు భోజనాన్ని కలిసి పంచుకొని తింటారు. ఇది బంధాలను బలోపేతం చేస్తుంది. కుటుంబ సభ్యులతో బంధాలను నిర్మించుకోవడానికి ఇది ఒక మంచి సమయం. రంజాన్ అనేది ముస్లిం సోదరులకు ఆధ్యాత్మిక నెల. ఇది స్వీయ నియంత్రణను కూడా అందిస్తుంది. అల్లా పట్ల భక్తిని చాటి చెబుతుంది. రంజాన్ నెల అంతా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు ఉపవాసాలు, ప్రార్థనలు, దానాలతో బిజీగా ఉంటారు.

**రంజాన్ నెలలో తారవీ నమాజ్ ప్రత్యేకత :**
పవిత్ర ఖురాన్ రంజాన్ మాసంలో అవతరించిన సందర్భంగా ముస్లింలు ప్రతి రోజు అయిదు పూటల నమాజ్ తో పాటు రంజాన్ మాసంలో రాత్రి వేళల్లో ప్రత్యేక తారవీ నమాజ్ చేస్తారు. తారవీ నమాజ్ లో ఖురాన్ పఠనం ఉంటుంది. దీనిని ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో అమలు చేస్తారు.

రంజాన్ నెలలో జకాత్ గొప్ప విశేషం :

జకాత్ రంజాన్ నెలలో మరొక విశేషం అత్యధిక దానధర్మాలు చేయడం.సంపాదనాపరులైనవారు, సంపన్నులైనవారు రంజాన్ నెలలో జకాత్ ఆచరించాలని ఖురాన్ బోధిస్తోంది. ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని జకాత్ అని అంటారు. జకాత్ పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు సంవత్సరాంతంలో మిగిలిన తన సంపద నుండి 30 శాతం చొప్పున ధన, వస్తు, కనకాలను ఏవైనా నిరుపేదలకు దానంగా యిస్తారు. పేదవారు కూడా అందరితో పాటు పండుగను జరుపుకొనడానికి సంతోషంలో పాలుపంచుకునేందుకు జకాత్ ఉపయోగపడుతుంది.

**రంజాన్ నెలలో ఫిత్ర తప్పనిసరిగా ఇవ్వాలి :**
రంజాన్ జకాత్ తో పాటు ఫిత్రా దానానికి రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. మూడు పూటల తిండికి ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు ఎంతోమంది ఉన్నారు. ఇలాంటి అభాగ్యులకు, పేదవారికి పండుగ సందర్భంలో దానం చేయాలని ఇస్లాం దీన్ ధర్మం ఉద్బోధిస్తూవుంది. దీనినే ఫిత్రా దానం అని పిలుస్తారు. ఉపవాసవ్రతాలు విజయవంతంగా ముగిసినందులకు దేవుడి పట్ల కృతజ్ఞతగా పేదలకు ఈ ఫిత్రాదానం విధిగా అందజేస్తారు. ఈ ఫిత్రాదానంలో 50 గ్రాముల తక్కువ రెండు కిలోల గోధుమలను గానీ, దానికి సమానమైన ఇతర ఆహారధాన్యాలను గానీ, దానికి సమానమైన ధనాన్ని గానీ పంచిపెట్టాలి. ఫిత్రదానం కుటుంబంలోని సభ్యులందరి తరపున పేదలకు అందజేయాలి. పుణ్యం దక్కుతుందనే నమ్మకం ఉంది. దైవ ప్రవక్త ఫిత్రాధానాన్ని విధిగా నిర్ణయించడానికి కారణం ఉపవాస వ్రత నియమాన్ని పాటించే సమయంలో హృదయంలో కలిగే చెడు తలంపులు, ఆలోచనలు, నోటినుంచి వెలువడే అసత్యాలు, పనికిమాలిన మాటలు వంటి పొరపాట్లు జరుగుతూ వుంటాయి. ఇలాంటి అనాలోచిత పొరపాట్లు అన్నీ ఫిత్రాదానం వల్ల క్షమించబడతాయి అని ముహమ్మద్ ప్రవక్త గారు తెలిపారు.

**ఎంతో ఆత్మీయ సోదర భావంతో ఇఫ్తార్ :**
రంజాన్ నెలలో జరిగే ఇఫ్తార్ విందుల్లో ఆత్మీయత సహృద్భావాలు ప్రసుప్టమవుతాయి. పరస్పర ధోరణికి, విశాల ఆలోచనా దృక్పథానికి ఇవి నిదర్శనం. ఈ విధంగా పవిత్ర ఆరాధనలకు ధార్మిక చింతనకూ, దైవభక్తికీ, క్రమశిక్షణకూ, దాతృత్వానికి రంజాన్ నెల ఆలవాలం అవుతుంది. మనిషి సత్ప్రవర్తన దిశలో సాగడానికి ముహమ్మద్ ప్రవక్త గారు సూచించారు.

**ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ :**
ఉదయం పొడుపుతో రమదాన్ ఉపవాస దీక్షలు విరమించి మరుసటి దినాన్ని ఈద్ ఉల్ ఫితర్ పండుగగా నిర్ణయిస్తారు. అల్లా రక్షణ, కరుణ అందరూ పొందాలన్న ఆశయంతో ఈద్గాలో బారులుతీరి పండుగ నమాజు చేస్తారు. కొత్త వస్త్రాలు, పరిమళ ద్రవ్యాలతో వాతావరణమంతా ఆహ్లాదకరమవుతుంది. ధనిక, బీద తారతమ్యం లేక, సహృదయాలతో సద్భావనలతో ఆలింగనం చేసుకుంటారు. ద్వేషాలన్నీ సమసి ప్రేమపూరిత భావం ఇనుమడిస్తుంది. ప్రత్యేకంగా సేమ్యాతో చేసిన ఖీర్ తినిపించుకొని ముస్లింలే కాక ముస్లిమేతర సోదరులు కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. మానవుల మధ్య నెలకొన్న వర్గ వైషమ్యాలు తొలగించి అందరిలో ఆధ్యాత్మిక చింతన కలిగించి చిరుజీవితాన్ని ఆనందంతో నింపి పుణ్యకార్యాల వైపు దృష్టి మరల్చే రంజాన్ మాసం చైతన్యాన్ని కలిగించి ముందుకు సాగే ధైర్యాన్నిస్తుంది. ఈ పండుగను పేద, ధనిక తేడా లేకుండా అత్యంత భక్తి ప్రవత్తులతో జరుపుకుంటారు. ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి రంజాన్ పండుగ నమాజును ఊరిబయట నిర్ణీత ప్రదేశాలైన ఈద్?గాహ్ లలో చేస్తారు. అనంతరం ఒకరికొకరు ఈద్?ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. అనంతరం తమ పూర్వికుల సమాధుల వద్దకు వెళ్లి పూలు చల్లి, ఖురాన్ పటించి తమ పూర్వికులకు స్వర్గలోక ప్రాప్తి కోసం ప్రత్యేక దుఆలు చేస్తారు.

# సామాజిక స్ఫూర్తి కెరటం 'శివలీల'

- ఆమె సేవా కార్యక్రమాలకు ప్రముఖుల మన్ననలు
- న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ
- రంజాన్ కిట్ల పంపిణీ అభినందనీయం
- ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్






మిర్యాలగూడ, మార్చి 01 (జనం సాక్షి)
నల్లగొండ జిల్లాలోని కనగల్లు మండలం లోని కనగల్లు గ్రామానికి చెందిన రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషియనర్ (ఆర్ఎంపీ),న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకుం ాలు ంబాల శివలీల సామాజిక స్ఫూర్తి కెరటమని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివర్ణించారు. ఆమె నిర్వరి_స్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖు ల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు, ఆదివారం నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానుంది. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టనున్న ముస్లిం సోదరసోదరీ మణులకు శుభాకాంక్షలు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా పలు ముస్లిం కుటుంబా లకు రంజాన్ కోట్లు పంపిణీ చేస్తున్న కంబాల శివలీలకు హార్థిక ధన్యవాదములు తెలిపారు. రంజాన్ కోట్ల పంపిణీ కార్యక్ర మ నిర్వహణ కోసం కంబాల శివలీల తో పాటు సహకారం అందజేసిన దాసోజు కృష్ణమా చారి-ఆర్ఎంపీ, డాక్టర్ సిహెచ్ లక్ష్మీబాయి, బండమీది పరమేశ్వరి, బాల మాధవి అభినందనీయులని, సామాజిక స్ఫూర్తి ప్రదాతలని కొనియాడారు. కాగా, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్ గా వ్యహరిస్తున్న కంబాల శివలీల కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేక కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకు లను పంపిణీ చేశారు. రక్తదానం శిబిరాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నల్లగొండ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదు వుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఎముకలు కొరికే చలి కాలంలో దుప్పట్లు పంపిణీ, బాట సారుల దాహార్తిని తీర్చేందు కు మండుటెండ ల్లో మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారు. ఆమె సేవా కార్యక్రమా లను గుర్తించిన పలు సంస్థలు ఆమెను గద్దర్ అవార్డు, సుభాష్ చంద్రబోస్, అనంత వైద్య రత్న, విశ్వశాంతి పురస్కారం (స్వర్ణ పతకం), అబ్దుల్ కలాం, సర్దార్ వల్లభ భాయ్ పటేల్, పుడమి రత్న, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, సామాజిక సేవా రత్న, మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత, ఉత్తమ మహిళ, ఆదర్శ మహిళా, స్త్రీ శక్తి, సరోజినీ నాయు డు, సావిత్రి బాయ్ పూలే వంటి 100కు పైగా పురస్కారాలతో సత్కరించాయని అన్నారు. కంబాల శివలీలను మహిళా మణులు ఆదర్శంగా తీసుకోవాలని హమీద్ షేక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రఫీ,వహీద్, రాజేందర్, న్యూ కంబాల శివలీల ఫౌండే షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..